క్లుప్తంగా

నేడు మంత్రి పర్యటన

శెట్టూరు: మండలంలోని పెరుగుపాళ్యంలో బుధవారం మంత్రి ఉషశ్రీచరణ్ పర్యటించనున్నట్లు జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు, జెడ్పీటీసీ మంజునాథ మంగళవారం తెలిపారు. పెరుగుపాళ్యంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఉదయం 10 గంటలకు మంత్రి ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరు కావాలన్నారు.

కృషి, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు



జ్యోతిని సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

బ్రహ్మసముద్రం: కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని ప్రభుత్వ విప్ కాపు రామ చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని సూగేపల్లిలో భూలక్ష్మి, కురుబ వన్నారెడ్డి దంపతుల కుమార్తె జ్యోతి ఇటీవల ఎస్ఐగా ఎంపికై ంది. సోమవారం రాత్రి విప్ ఆ గ్రామానికి వెళ్లి జ్యోతిని సన్మానించారు. జ్యోతి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో శీరశైవ లింగాయత్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, నాయకులు పాతలింగప్ప, ఎల్లప్ప, మల్లేష్, రఘు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం ప్యాకెట్లు చూపిస్తున్న ఎస్ఐ ఆంజనేయులు

బొమ్మనహాళ్: అక్రమంగా కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం ప్యాకెట్లు తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, అతడి నుంచి 116 (90 ఎంఎల్) కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు మంగళవారం తెలిపారు. మండలంలోని గౌనూరు గ్రామానికి చెందిన ముక్కన్న కర్ణాటక నుంచి మద్యం ప్యాకెట్లు తరలిస్తుండగా బొమ్మనహాళ్ చెక్‌పోస్టు వద్ద అరెస్టు చేశామన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

వైభవంగా జగదీశ్వరీ అమ్మవారి గ్రామోత్సవం



గ్రామోత్సవంలో 108 కలశాలతో మహిళలు

ఉరవకొండ: స్థానిక గుంతకల్లు రోడ్డులోని జగదీశ్వరీ అమ్మవారి ఆలయంలో అమ్మవారి గ్రామోత్సవం శాంతనంద రంగయ్య ఆశీస్సులతో మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గాజుల శ్యామలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచే కాక కర్ణాటక నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామోత్సవంలో అమ్మవారి మాలాధారుల ఆధ్వర్యంలో 108 కలశాతో మహిళలు పాల్గొన్నారు. అమ్మవారి ఉత్సవ మూర్తిని ముత్యాలపల్లకి ఉంచి ఊరేగించారు. అనంతరం అన్నదానం చేశారు.

కనుల పండువగా చన్నమల్లప్పస్వామి జాతర



అశ్వరథంపై భక్తులకు దర్శనమిస్తున్న చన్నమల్లప్ప స్వామి

బ్రహ్మసముద్రం: మండలంలోని సూగేపల్లిలో ఆరూఢ చన్నమల్లప్ప స్వామి జాతర కనుల పండువగా నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి 12.30 గంటలకు చన్నమల్లప్ప స్వామి మఠం నుంచి నంది కోళ్ల ఉత్సవాలు, సన్నాయి మేళాలు, డప్పు వాయిద్యాల నడుమ పీఠాధిపతి చన్నమల్లప్ప స్వామి అశ్వరథంపై భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం తెల్లవారుజామున పెద్దల సజీవ సమాధులను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని దర్శించుకునేందుకు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు , రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, పాతలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

‘ఆడుదాం ఆంధ్రా’ క్రీడా సంబరం

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ‘ఆడుదాం ఆంధ్రా’ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. పోటీలకు యువత నుంచి విశేష స్పందన లభించింది. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.



రాయదుర్గంలో హోరాహోరీగా తలపడుతున్న కబడ్డీ క్రీడాకారులు



కంబదూరులో వాలీబాల్ ఆడుతున్న దృశ్యం

- పోటీలకు యువత నుంచి విశేష స్పందన
- క్రీడలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గంటౌన్: రాష్ట్రంలో తొలిసారిగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరం మంగళవారం పండుగలా ప్రారంభమైంది. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరై మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలీబాషా, కౌన్సిలర్లతో కలిసి పోటీలను ప్రారంభించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం క్రీడాకారులకు సామగ్రిని అందజేసి ఆడుదాం ఆంధ్రా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విప్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా క్రీడలకు పట్టణంలోని 18 సచివాలయాల పరిధిలో దాదాపు 4,760 మంది క్రీడాకారులతోపాటు 4,000 మందికి పైగా ప్రజలు భాగస్వాములు కావడం గొప్ప విషయమన్నారు. సచివాలయాల స్థాయిలో 14 రోజుల పాటు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయని, తరువాత మండలస్థాయి, నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తామన్నారు. క్రీడల ద్వారా గ్రామస్థాయి నుంచి ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరానికి శ్రీకారం చుట్టారన్నారు. క్రీడాకారుల ప్రతిభను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా చేయడం ముఖ్య లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆడుదాం ఆంధ్రా స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కౌన్సిలర్లు గౌని లావణ్య, శారదమ్మ, పొరాళ్ల గోవిందరాజులు, డిష్ గోవిందు, పెద్ద వన్నూరుస్వామి, ఫకృద్దీన్, శ్రీనివాసరెడ్డి, పైతోట సంజీవప్ప, ప్రతాప్, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఉజ్వలభవిష్యత్తు

రాయదుర్గం రూరల్: ‘ఆడుదాం ఆంధ్రా’ ద్వారా క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని ఆవులదట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం ఆయన ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఎంపీడీఓ కొండయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీ పడేలా క్రీడా స్ఫూర్తిని పంపొందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విద్యావతి, జెడ్పీటీసీ మల్లికార్జున, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, ఎంఈఓ వెంకటరమేష్ , సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఆయా ప్రభుత్వ పాఠశాలల పీడీ, పీఈటీలు పాల్గొన్నారు. అంతకుముందు 74 ఉడేగోళం కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సర్పంచ్ దురుగమ్మతో కలిసి ఆయన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బసవరాజు, ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, అప్పాజి, మహానంది, ఉలుగప్ప, గోవిందప్ప, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ‘ఆడుదాం ఆంధ్రా’ క్రీడలను నిర్వహిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి, కణేకల్లు మండల స్పెషల్ ఆఫీసర్ కేఎల్ ప్రభాకర్‌రావు అన్నారు. కణేకల్లులోని మోడల్ స్కూల్ మైదానంలో మంగళవారం ‘ఆడుదాం ఆంధ్రా’ క్రీడలను సర్పంచు నిర్మల, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓలు భవానీశంకర్, లక్ష్మణ్ణ, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డిలతో కలసి డీపీఓ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందజేసిన డీపీఓ, అధికారులు బ్యాడ్మింటన్ ఆడి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కణేకల్లు ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ ప్రసాద్, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, కో ఆప్షన్ సభ్యుడు సర్మస్, పీడీ, పీఈటీలు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, ఎంపీడీఓ షకీలాబేగం, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మనోహర్‌శెట్టి, పరమేశ్వర, యోగేశ్వరరెడ్డి, కోటేశ్వరరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని పూలకుంట, గోనబావి, గొల్లపల్లి, భూపసముద్రం, సిరిగెదొడ్డి, గుమ్మఘట్ట, గలగల, 75 వీరాపురం సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ శంకర్, జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, ఎంపీడీఓ నరసింహమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, పీఈటీ నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శి రాజేష్, బానేటి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం(డి హీరేహాళ్): మండలంలో ఆడుదాం ఆంధ్ర పోటీలను ఎంపీపీ ఎం పవిత్ర, జెడ్పీటీసీ హసీనబాను, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్ మంగళవారం ప్రారంభించారు. సర్పంచ్ రుద్రేష్, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ బసవకుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం వన్నూర్‌స్వామి, జిల్లా ఉపాధ్యాక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సర్పంచులు మల్లికార్జున, శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ బళ్లారి లింగన్న, నాయకులు గోవర్ధన, గౌసిద్ద తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని మంగళవారం ఆర్డీఓ రాణి సుస్మిత పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జయం ఫణి, ఎంపీపీ మారుతమ్మ, వైస్ ఎంపీపీ కాంతమ్మ, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసలు, మాజీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, మండల జేసీఎస్ కన్వీనర్లు అర్చన, ఆంజినేయులు, విద్యార్థి విభాగ కార్యదర్శి షేక్షా, చాపిరి సర్పంచ్ హనుమంతు, మున్సిపల్ కమిషర్ వెంకటేశులు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బాలాజీ, పాల్గొన్నారు. ఆర్‌డీఓ మాట్లాడుతూ మండలం అర్బన్, ప్రాంతాల్లో మొత్తం 253 జట్లు పాల్గొంటాన్నారు.

కంబదూరు: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మంగళవారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయం పరిధిలో ప్రారంభమయ్యాయి.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన ఆటల పోటీలను రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబు రెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, స్పెషల్ ఆఫీసర్ నల్లప్ప ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్ రాజు, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, ఎంపీటీసీ మల్లేష్, పేరెంట్స్ కమిటీ చైర్మెన్ రామకృష్ణ, నాయకులు అండేపల్లి రమేష్ ,కిరణ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభించారు. జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు ఎంపీడీఓ దాసానాయక్ ఈఓఆర్డీ వెంకట్ నాయుడు, సర్పంచ్ పూజ, ఎంపీటీసీ నాగలక్ష్మి పాల్గొన్నారు.

శెట్టూరు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా పోటీలను మంగళవారం జెడ్పీటీసీ మంజునాథ, ప్రత్యేక అధికారి నీలమయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామారావు ప్రారంభించారు. కార్యక్రమంలో డా. వేణుకార్తీకేయ, ఎంఈఓ శ్రీధర్, జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు, నాయకులు పోస్టు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండలవ్యాప్తంగా మంగళవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయకుమారి, ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, పార్టీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సర్పంచులు మారుతేశ్వరి, గోవిందమ్మ, గంగాధర, నాయకులు మంజు, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



రాయదుర్గం మండలం ఆవులదట్లలో క్రికెట్ మ్యాచ్ ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



కళ్యాణదుర్గంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, నాయకులు



కణేకల్లులో క్రీడాసామగ్రి అందజేస్తున్న డీపీఓ కేఎల్ ప్రభాకర్‌రావు



ఉరవకొండలో పోటీలను ప్రారంభిస్తున్న ప్రత్యేక అధికారిణి కుష్బుకొఠారి

ఉల్లాసంగా .. ఉత్సాహంగా..

ఉరవకొండ: స్థానిక ఎస్‌కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు మంగళవారం ఉల్లాసంగా.. ఉత్సాహంగా ప్రారంభించారు. ఉరవకొండ పట్టణంలోని ఐదు సచివాలయాల పరిధిలో బాస్కెట్‌బాల్, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ తదితర విభాగాల్లో పోటీలు ప్రారంభమయ్యాయి. ఈపోటీలను మండల ప్రత్యేక అధికారి, బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి, ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అమృతరాజ్, డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్, ఎంఈఓ ఈశ్వరప్ప, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, పామిడి సలీం, వార్డు సభ్యులు వసికేరిమల్లి, వాసు పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని తిమ్మాపురంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, కూడేరులో ప్రత్యేకాధికారి సత్యనారాయణ, కొర్రకోడులో సర్పంచ్ చంద్రశేఖర్, కమ్మూరులో సర్పంచ్‌లు రంగారెడ్డి, రామాంజనేయులు, మరుట్లలో సర్పంచ్ లావణ్య ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవ, మండల కో–ఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, సర్పంచ్ లలితమ్మ, ఓబుళమ్మ, ఎంపీడీఓ ఎంకే బాషా, ఎంఈఓ చంద్రశేఖర్, ఈఓఆర్డీ లక్ష్మీనరసమ్మ, పీడీలు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విడపనకల్లు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు సుంకన్న, సర్పంచు సుశీల, నాయకులు భీంరెడ్డి, కురుబ గిరిబాబు, దేవరాజు, ఉమాశంకర్, హంపయ్య, ప్రసాదు, కేశన్న తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండల వ్యాప్తంగా మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలు ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, జిల్లా ఉద్యానశాఖాధికారి రఘునాథ్‌రెడ్డి, ఎంపీడీఓ రామచంద్ర, ఎంఈఓ మల్లారెడ్డి, పీడీ రాజశేఖర్, ఉప సర్పంచ్ పాతన్న, పంచాయతీ సెక్రటరీ వెంకటేశులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని రాగులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచు శ్రీనివాసరెడ్డి, ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్, ఉపసర్పంచులు రామాంజనేయులు, రత్నశేఖర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రామాంజనేయులు, యువజనవిభాగం కార్యదర్శి వీరాంజనేయులు, పీడీ వెంకటలక్ష్మి, గ్రామ కార్యదర్శి అంజి తదితరులు పాల్గొన్నారు.

బస్సుయాత్ర విజయవంతం చేయండి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



హాజరైన నియోజకవర్గ ముఖ్యనేతలు

ఉరవకొండ: పట్టణంలో 2024 జనవరి 7న మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికారిక బస్సుయాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక తొగటవీర క్షత్రియ కల్యాణ మండపంలో పార్టీ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలతో బస్సు యాత్ర విజయవంతం కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. గత నాలుగున్నరేళ్లలో ఆయావర్గాలకు జరిగిన మంచిని వివరించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌డ్డి సామాజిక సాధికార బస్సుయాత్రకు శ్రీకారం చుట్టారన్నారు. బస్సుయాత్రకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరవుతారన్నారు. జనవరి 7న ఉరవకొండలో జరిగే బస్సుయాత్రకు అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, బెళుగుప్ప మండలాల ఎంపీపీలు నరసింహులు, దేవిభాయి, కరణం పుష్పావతి, పెద్దన్న, విడపనకల్లు జెడ్పీటీసీ హనుమంతు, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, కూడేరు వైఎస్ ఎంపీపీ సుబ్బమ్మ, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, రూరల్ కన్వీనర్ సుంకన్న, కురుబ, వాల్మీకి, ఎంబీసీ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు గోవిందు, దుద్దేకుంట రామాంజనేయులు, వెంకటేష్, జల్లిపల్లి దేవేంద్ర, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

‘ఆడుదాం ఆంధ్రా’లో యువత భాగస్వాములు కావాలి



ఆడుదాం ఆంధ్రా బ్రోచర్లు విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, యువజన విభాగం నేతలు

ఉరవకొండ: క్రీడల ద్వారా గ్రామస్థాయి నుంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని పోత్సహించడం ప్రభుత్వ ఉద్దేశమని, ‘ఆడుదాం ఆంధ్రా’లో యువత పెద్దఎత్తున భాగస్వాములు కావాలని నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆమిద్యాల రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో యువత పెద్దఎత్తున భాగస్వాములు కావాలన్నారు. 47 రోజుల పాటు జరిగే క్రీడా సంబరాల్లో క్రీడాకారులు పోటీ పడాలన్నారు. ఈ పోటీల ద్వారా ప్రభుత్వం క్రీడాకారులను ప్రతిభను గుర్తించి గ్రామ, వార్డు సచివాలయాలు, మండలస్థాయి, నియోజకవర్గం తరువాత జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఆడుదాం ఆంధ్రలో క్రీడా పోటీల్లో పాల్గొనేలా యువజన విభాగం ప్రచారం చేపడుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం ఉరవకొండ పట్టణ అధ్యక్షుడు సింగాడి ధన్‌రాజ్, రూరల్ అధ్యక్షుడు ఉదయ్‌తేజ, విద్యార్థి విభాగం అధ్యక్షుడు తేజ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వైభవంగా అయ్యప్పస్వామి నగర సంకీర్తన



విప్‌ను సన్మానిస్తున్న మాలధారులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో మండల పూజ, నగర సంకీర్తన కార్యక్రమాలను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్పస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయంలో ఉదయం నుంచి స్వామి విగ్రహానికి ప్రత్యేక పూల అలంకరణలో వాహనంపై కూర్చొబెట్టి పట్టణంలో ఊరేగించారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరై మాలధారులతో కలసి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆయన ఊరేగింపులో పాల్గొన్నారు. అంతకుముందు స్వామికి నెయ్యాభిషేకం, అష్ట ద్రవ్యాభిషేకం, అర్చన, మహామంగళహారతి చేపట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేవరాజు, వార్డు ఇన్‌చార్జ్ గోరంట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి గ్రామోత్సవం

కణేకల్లు: పట్టణంలో మంగళవారం రాత్రి అయ్యప్పస్వామి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ మాలధారులు చేసిన శరణుఘోషతో ఆలయ ప్రాంతం మార్మోగింది. రాత్రి స్వామి ఉత్సవమూర్తిని రథంలో ఉంచి కణేకల్లులోని మెయిన్‌రోడ్డులో ఊరేగించారు. కార్యక్రమంలో మాలధారులపాటు భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భంభంస్వామి ఆశ్రమంలో పౌర్ణమి పూజలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని భంభంస్వామి ఆశ్రమంలో భంషేక్ అబ్దుల్‌స్వామి జీవ సమాధికి పౌర్ణమి సందర్భంగా మంగళవారం భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పూర్ణమి పూజలతో పాటు ప్రత్యేక ఫాతేహాలు పఠించారు.

నిష్పక్షపాతంగా విచారణ

కూడేరు: రాజకీయ పార్టీల నేతలు డబుల్ ఎంట్రీ, మరణించిన ఓటర్ల తొలగింపునకు ఇచ్చిన ఫిర్యాదులపై బూత్‌లెవల్ ఆఫీసర్ల(బీఎల్‌ఓ) ద్వారా క్షేత్రస్థాయిలో పూర్తిగా విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తున్నట్లు తహసీల్దార్ శేషారెడ్డి మంగళవారం తెలిపారు. గ్రామంలో లేరంటూ, మృతి చెందారంటూ మండల వ్యాప్తంగా సుమారు 1,600 వరకు ఫిర్యాదులొస్తే అందరికీ నోటీసులు పంపామన్నారు. అందులో 350 మంది అందుబాటులో లేరని పోస్టుమెన్లు నోటీసులు వెనక్కి ఇవ్వగా వాటిని బీఎల్‌ఓలకు అందజేసి విచారణ చేయించామన్నారు. తప్పులు లేని ఓటరు జాబితాయే లక్ష్యమన్నారు.

నేడు వీరభద్రస్వామి రథోత్సవం

గుమ్మఘట్ట: మండలంలోని తాళ్లకెర గ్రామంలో బుధవారం వీరభద్రస్వామి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్తులు మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరవుతారన్నారు. గురువారం స్వామిని ముత్యాలపల్లకిలో ఊరేగిస్తామన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని లిటిల్ రోజెస్ స్కూల్‌లో బుధవారం లయన్స్ క్లబ్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ సభ్యులు మంగళవారం తెలిపారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రేపు పశువైద్య కేంద్రం ప్రారంభోత్సవం

బెళుగుప్ప: మండల కేంద్రంలో నిర్మించిన ప్రభుత్వ పశు వైద్యశాలను గురువారం ప్రారంభిస్తామని పశు వైద్యుడు రమేష్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రారంభోత్సవానికి ఎంపీ తలారి రంగయ్య, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. కార్యక్రమంలో రైతులు, పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని షిర్డీ సాయి ఆలయంలో మంగళవారం దత్త జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 6.30 గంటల నుంచి పూజలు, హోమ కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్ఎల్‌వీ రాధాకృష్ణ, కార్యదర్శి తాయి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, సభ్యులు బండి కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కోటలో వెలసిన శంకరమఠంలో గురు దత్తాత్రేయ జయంతిని అర్చకులు ప్రసన్నస్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

గడ్డివామి దగ్ధం

రాయదుర్గంటౌన్: పట్టణ శివారులోని బీటీపీ లేఅవుట్ ఇందిరమ్మ కాలనీ సమీపంలో మంగళవారం సాయంత్రం నిప్పంటుకుని గడ్డివామి దగ్ధమైంది. రూ.50 వేలు నష్టపోయినట్లు బాధిత రైతు వెంకటేశులు వాపోయారు. ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకున్నట్లు ఫైర్ ఆఫీసర్ ఆదిశేషయ్య తెలిపారు.

ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేస్తాం



మాట్లాడుతున్న గ్రామ వలంటీర్లు

వజ్రకరూరు: మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమాన్నీ విజయవంతం చేస్తామని, అలాగే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యామని గ్రామ వలంటీర్లు ప్ర కాష్, ఈశ్వర్ ,ఓబుళేసు, సంగమేశ్వర్, నాగేంద్రబాబు, దాదా తెలిపారు. మంగళవారం వజ్రకరూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత, గౌరవ వేతనం పెంపు తదితర వాటిపై వలంటీర్లు సమ్మెకు వెళ్తున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. ప్రభుత్వానికి, వలంటీర్లకు మధ్య అఘాతం సృష్టించడానికి కొందరు కావాలనే కుట్ర చేస్తునట్లు వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి నేరుగా ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు తీసుకువెళ్తున్నారన్నారు.